# తిక్క

రచన:
"పూర్వాభాద్ర"

(గత సంచిక తరువాయి)

"పెదవ నవ్వులా మీరును" "ఎందుకు నవ్వుతారో అర్థంకాదు." ఇంక ఆపుకోలేక పకపక నవ్వింది.

ఆ దృశ్యాన్ని పరిశీలించి చూస్తున్న కాలోని కవులకీ, కార్టూనిస్టులకీ, ఏమీరానివాళ్ళకు చిరునవ్వులు వచ్చాయి. ఇంక గోపాలం ఊరుకోలేకపోయాడు. బస్సు చిన్న టౌను గుండా పోతోంది. గబుక్కుని విసిలించుకొని లేచాడు. దాంతో పక్కనున్న లావాటాయన సీటులోంచి జారిపడినంత పనిచేసి, తెలుగులోనూ అరవంలోనూ తిట్టడం ప్రారంభించాడు. భార్యనుకూడా లేపి బస్సు చివర వరకూ పడుతూ లేస్తూ వెళ్ళారు. కండక్టరుతో బస్సాపమన్నాడు.

"ఇది మాధవరం కాదన్నట్లుందండి" అన్నారు.

"మీ పిచ్చ తగ్గినవరకం ఈ పెద్ద బస్సులో ప్రయాణం చెయ్యను." "అదేమిటండీ యిది కొత్తబస్సు."

"అదంతా తరువాత ముందు బస్సాపవయ్యా కొంప అంటుకొన్నాయి."

వారికి అంటుకొన్న కొంపలు చుట్టుపట్ల ఎక్కడ కని పించక దిక్కులు చూస్తున్నాడు.

ఆంత గోపాలమే బెల్లుగొట్టి దిగిపోయాడు సతీమణితో సహా. బస్సులోవాళ్ళకి ఏమీ అర్థం కాలేదు. కాని అంత వరకూ డ్రైవరాగలేదు. పోతూపోతూ కాస్త దుమ్ము చెల్లి మరీ వెళ్ళింది ఆ బస్సు.

అప్పటికి కొంచం తిక్క దిగింది గోపాలానికి. ఇపుడేం చెయ్యాలా అని ఆలోచించాడు. ఆ రూటులో అదొక్కటే లాస్టు బస్సు వేరేది లేక దగ్గరో ఉన్న హోటల్లో రూము తీసుకున్నాడు. రాత్రంతా ఏమీ మాట్లాడలేదు. ఇంటావిడతో. ఏ ప్రశ్నకీ సమాధానంలేదు. చేసేదిలేక ఆవిడ నిద్ర లోకి జారింది. గోపాలానికి నిద్రపట్టలేదు. కిటికీలోంచి నక్షత్రాలు చూస్తూవుండిపోయాడు అర్థరాత్రి పన్నెండు గంటలకి గోపాలానికి బ్రహ్మాండమైన ఆలోచన వచ్చింది.

"తన భార్యని పతివ్రతకాదన్న విషయం తెలపటానికే భగ వంతుడు యిలా చేశాడు. లేకపోతే ఆ మీసాలవారి మొహం నా భార్య మోహం ఆ పెయింటు కొంచెం పోయిన వెంక టేశ్వరస్వామి పటంలో కనిపించడమేమిటి? అయినా అంత దగ్గరగానా?"

భార్యను తట్టి లేపాడు.

"ఏమిటండీ" అంటూ లేచిందావిడ "నీ కెవరయినా మొగ స్నేహితులున్నారా"? ఏమిటండీ మీకేమయినా పిచ్చి పట్టిందా? పిచ్చేమిటి అడిగినదానికి సమాధానం చెప్ప కుండా?

పిచ్చిగాక మరేమిటండి. పక్కవూరు మనవూరు అనగా బస్సులోంచి దింపేశారు. ఆ పైన హోటల్లో రూము తీసు కున్నారు. ఇంకా నిద్రపోక అర్ధరాత్రి లేపి, నీకు మొగ స్నేహితులున్నారా అని అడిగితే యేమనుకోవాలి."

"సరే లే నువ్వొప్పుకోకపోయినా దేముడే చెప్పాడు."

"ఏం చెప్పాడండీ అర్ధరాత్రిపూట ఆలిని లేపి మొగ స్నేహితులున్నారా అని అడగమనా"

"సరే దేముడి మీద నమ్మకం లేని వాళ్ళకి ఏమని చెపుతాం."

ఇలాంటి సంభాషణ ఓ గంట జరిగిన తరువాత అసలు విషయం తెలిసిందావిడకి.

గోపాలం పక్కను కూర్చున్న వాళ్ళావిడ మోహం, పక్కన పొడుగు వరుసలో సీటువాటక ముందుకు కూర్చున్న మీసాలాయన మొహం, వెంకటేశ్వరస్వామి పటంలో కని పించాయి. చివరగా కొంత పెయింటు పోవటంవల్ల వాళ్ళిద్దరి మొహాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మీసాలు గోపాలం భార్య మొహం తాకుతున్నట్లు కనిపించాయి. దేముడి పటంలో అలా నీడలు పడటం వలన దేముడు.

నీ భార్య పతివ్రత కాదు సుమా అని చెబుతున్నాడనే అనుమానం వచ్చింది. గోపాలానికి. అని యిపుడు ఏకు

మేకమై కూర్చుంది. ఇన్నాళ్ళో గోపాలం వింత ప్రవర్తనకి కారణం తన మొహం ఇంకోకళ్ళ మొహంతో కలిపి అద్దంలో కనిపించుట అని తెలియగానే నవ్వుతెరల్లో మునిగి పోయింది ఆవిడ.

"ఏమిటండీ ఎంత చదువుకొన్నా మీ ఆలోచన యింతేనా మీ కేమైనా యింక వేరే పని లేదా? నీ భార్య పతివ్రత, నీ భార్య పతివ్రత కాదు. అని చెబుతూ కూర్చోడానికి. కాకతాళీయంగా జరిగిన దానికి ఇంత రాద్ధాంతం చేస్తారా. నా మీద ఎంత ప్రేమయినా ఉండొచ్చుగానీ. నా ప్రతిబింబం మీద కూడా అంత ప్రేమయితే ఎలాగ? నేనేం రమ్మన్నానా ఆ మీసాలాయన ప్రతిబింబాన్ని. ఇక పిచ్చాలోచనలు కట్టిపెట్టి నిద్రపోండి" అంది.

"నీ మీదా ప్రేమ లేదు. నీ జోడి ప్రతిబింబం మీద అంతకన్నా లేదు" అంటూ గోపాలం పక్కమీదకివాలాడు. తన సందేహం తీరక ఉడుక్కుంటూ.

"నా మీద ఎంత పిచ్చి ప్రేమ" అనుకొంటూ నిద్రపోయింది ఆవిడ.

మరి రెండు నెల్ల తరువాత, జబ్బుపడి. మంచం మీదుండి పడరు సేవలు చేస్తున్న భార్యని చూసాకగానీ గోపాలానికి తన భార్య పతివ్రతా? లేదా? అన్న మీమాంస తేలలేదు.

---

"కథాంజలి"లో వెలువడే కథలన్నీ కేవలం. కల్పితము. ఎవరినీ ఉద్దేశించి వ్రాసినది కాదు. రచయితల రచనలకు ఏమాత్రమూ మేము బాధ్యులము కాదు.

—సంపాదకుడు.

---



"పెళ్ళాడే బొమ్మ"

కొంతమంది గొప్పవారుగానే పుడతారు. మరి కొందరు తమ ప్రతిభావ్యుత్పత్తులవల్ల గొప్పతనం సంపాయించుకుంటారు. కొందరికి గొప్పతనం అకారణంగా ఆపాదించబడుతుంది.

అభ్యుదయగామి. యువకులు, ఉత్సాహం పురకలు వేస్తున్న యువ దర్శకులు చక్రవర్తి తన స్వయం ప్రతిభ వల్ల గొప్పతనాన్ని సంపాయించుకున్న కొద్ది మందిలో ఒకరు. చిత్ర రంగంలో ప్రవేశించిన కొద్దికాలంలోనే పట్టుదల, కార్యదీక్ష, క్రమశిక్షణా. కూలంకష విషయ పరిజ్ఞానం వీటిని సోపానాలుగా చేసుకొని విరామంలేని కృషితో ఉన్నత స్థానాన్ని ఆక్రమించారు.

చక్రవర్తి దర్శకత్వంలో సముత్సాహవంతులైన యువకులు గూడూరు వెంకట్రామయ్య చౌదరి, ఊర్వశి మూవీస్ పతాకం క్రింద సమర్పిస్తున్న సరికొత్త తరహా చిత్రం "పెళ్ళాడే బొమ్మ" నటప్రపూర్ణ కాంతారావు క్లాప్ కొట్టగా బొమ్మారెడ్డి ప్రభాకరరెడ్డి కెమెరా స్విచ్ ఆన్ చేశారు.

అభినేత్రి భారతి ఒక కొత్త తరహా పాత్రను అద్భుతంగా పోషిస్తున్న ఈ చిత్రంలో యింకా - రంగనాథ్, గిరిబాబు, కాంతారావు, పద్మనాభం, అల్లు రామలింగయ్య, రావికొండలరావు, ఆనందమోహన్, గోకిన రామారావు, హాలం మొదలైన ఆంధ్ర ప్రేక్షకుల అభిమాన తారాగణం ముఖ్యపాత్రలు నిర్వహిస్తున్నారు.

హాస్య చక్రవర్తి రాజబాబు అతిథినటుడు.

సుప్రసిద్ధ నాటక రచయితగా పేరుపొంది, పరిషత్తుల్లో బహుమానాలు పొందిన శ్రీ దేవేంద్ర ప్రప్రథమంగా ఈ చిత్రానికి సంభాషణలు సమకూరుస్తున్నారు. కెమెరా మాంత్రికుడు కన్నప్ప ఛాయాగ్రహణంలో కళాకార్ కళాదర్శక ప్రతిభలలో, కోటగిరి గోపాలరావు నేర్పయిన కూర్పులో తయారవుతోంది. "పెళ్ళాడే బొమ్మ" అసోసియేట్ డైరెక్టర్ చంద్రం.

సమర్పణ గూడూరు వెంకట్రామయ్య చౌదరి: సహ నిర్మాత పి. చంద్రశేఖర్. కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం చక్రవర్తి. నిర్మాత పి. శ్రీనివాస్.